పకడ్బందీగా ఎన్‌సీడీ సర్వే నిర్వహించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్12: జిల్లాలో ఎన్‌సీడీ(నాన్ కమ్యూనికేబుల్ డిసిజెస్) సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం నాన్ కమ్యూనికేబుల్ డిసిజెస్ సర్వే, టీ -హబ్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఎన్‌సీడీ సర్వే లక్ష్యాలు నిర్దేశించాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజమౌళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాలి

ఓదెల, సెప్టెంబర్ 12: అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ సక్రమంగా అందించేలా అధికారులు విధులు నిర్వర్తించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. పలు గ్రామాల్లో పాఠశాలలు, పశువైద్యశాలు, పీహెచ్‌సీ, హెల్త్ సబ్ సెంటర్లను సందర్శించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల పని తీరు పై అధికారులతో మాట్లాడారు. కనగర్తిలో పశువైద్యాధికారి, ఏఎన్ఎంలను నియమించాలని స్థానిక నాయకులు చొప్పరి రాజయ్య, ఉడిగె సదయ్య కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ వెంట జడ్పీ డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి సంధ్యారాణి, ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్అలీ, ఏపీఎం లతామంగేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, పీఆర్ఏఈ జగదీశ్, ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, డాక్టర్ షహబాజ్‌ఖాన్, ఏవో భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఓదెల: కనగర్తిలో పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

మాజీ మంత్రి కొప్పులను విమర్శిస్తే ఊరుకోం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,సెప్టెంబర్12: కొప్పుల ఈశ్వర్ ఇరవై ఏండ్ల పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజా సేవకే అంకితమయ్యారని, ఆయన విమర్శలు చేస్తే ఊరుకోబోమని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మాజీ మంత్రిపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. సమస్యలను పక్కదారి పట్టించేందుకు, ప్రజల దృష్టి మరల్చడానికి మాజీ మంత్రి కొప్పులపై కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘాల ఫోరం చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గుర్రం మోహన్ రెడ్డి, కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు,దాడి సదయ్య,పార్టీ నాయకులు కాంపెల్లి చంద్రశేఖర్ ,ఎగ్గెల స్వామి ,కూరపాటి శ్రీనివాస్ , అవుల వేణు ,ఆవుల శ్రీనివాస్,కొత్త మోహన్ ,గాజుల రాజు , దేవి నళినికాంత్ , దేవి వంశి , దేవి రాజేందర్, అజ్మీరా మల్లేష్ నాయక్, బొంగాని తిరుపతి, ఎండీ అజం బాబా , గంధం తిరుపతి, బత్తిని మల్లేష్, మహిళా నాయకురాలు ఆవుల లత , కాంపెల్లి అపర్ణ , మార్క సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్: విద్యార్థులతో కలెక్టర్ శ్రీహర్ష, అకాడమిక్ అధికారి పీఎం షేక్

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 11 : విద్యావంతులైన యువకులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. పెద్దపల్లి ట్రినిటీ ఫార్మసీ కళాశాలలో భారత్ దేఖో అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన యూత్ ఫెలోషిప్ లర్నింగ్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. భారత్‌దేఖో స్వచ్ఛంద సంస్థ చేపట్టిన లర్నింగ్ ఫెలోషిప్ కార్యక్రమం కింద 60 మంది డిగ్రీ చదివే విద్యార్థులు స్వచ్ఛందంగా ఎంచుకున్న గ్రామాల్లో పాఠశాలల్లోని విద్యార్థులకు వివిధ రకాల అభ్యసన సామర్థ్యాలు చేయించడానికి సిద్ధంగా ఉన్నందుకుగాను కలెక్టర్ అభినందించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, భారత్‌దేఖో స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆసరా అభిజిత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నిమజ్జన వేడుకలకు భారీగా ఏర్పాట్లు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 12: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మేయర్ డాక్టర్ అనిల్ కుమార్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణను మేయర్, కమిషనర్ సీహెచ్ సీహెచ్ శ్రీకాంత్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో అన్నదాత అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, అధికారులు పలువురు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 : గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనానికి అన్నీ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు తెలిపారు. చైర్ పర్సన్ లక్ష్మీరాజమల్లు అధ్యక్షతన గురువారం సాధారణ సమావేశం నిర్వహించారు. నిమజ్జనం ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని వెల్లడించారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై కౌన్సిల్ తీర్మానం

మంథని, సెప్టెంబర్ 12: గణేశ్ నిమజ్జనం సందర్భంగా స్థానిక గోదావరి నది తీరం వద్ద చేయవల్సిన ఏర్పాట్లపై కౌన్సిల్ సభ్యులతో కలిసి తీర్మానించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశఖ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక నిమజ్జన సందర్భంగా గోదావరి తీరం గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడం, సీసీ కెమెరాలు, తాగునీటి సౌకర్యం, విగ్రహాన్ని గోదావరిలో నిమజ్జనం చేసేందుకు క్రేన్, వాహనాలు నది వద్దకు వెళ్లేందుకు ర్యాంపులను ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో పలు రహదారిలపై ఉన్న గుంతలను పూడ్చటం వంటి అంశాలపై తీర్మాణించి ఆమోదించినట్లు పేర్కొన్నారు.

ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జీవీ సుబ్బా రెడ్డి

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

ధర్మారం,సెప్టెంబర్12: కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి తమ సంస్థ తరపున ధర్మారం జడ్పీ స్కూల్‌లో రూ.5 లక్షల విలువైన ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. గురువారం డీఏవో దోమ ఆదిరెడ్డి, సంస్థ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ కుమార్, హెచ్ఎం ఛాయా దేవితో కలిసి ప్రారంభించారు. సంస్థ సీనియర్ అగ్రనామిస్ట్ వినోద్, జిల్లా మార్కెటింగ్ అధికారి రాహుల్, పృథ్వీదర్, డీలర్లు కిషన్,శ్రీనివాస్ అజయ్ పాల్గొన్నారు.

చెరువుల సర్వే

సర్వే చేస్తున్న అధికారులు

పెద్దపల్లి, సెప్టెంబర్12: పెద్దపల్లి పట్టణ పరిధిలోని కుంటలు, చెరువుల సర్వే చక చకాసాగుతుంది. ఇప్పటికే మూడు చెరువులను సర్వే చేసినట్లు సంబంధిత తెలిపారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, సర్వే అధికారులు పెద్దపల్లిలోని ఎల్లమ్మ గుండం చెరువును గురువారం సర్వే చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోని కట్టడాలను గుర్తిస్తున్నారు.

జేఎన్‌టీయూ గణనాథుడి నిమజ్జనం

రామగిరి, సెప్టెంబర్ 12: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాథుడికి గురువారం విద్యార్థులు, సిబ్బంది వీడ్కోలు పలికారు. కళాశాల ప్రాంగణంలో ఉదయం నుంచి విద్యార్థులు శోభాయాత్ర వేడుకను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నృత్యాలు చేస్తూ టపాకాయలు పేల్చుతూ శోభాయాత్ర నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఈఈ సతీష్, సూపరింటెండెంట్ రవికుమార్, లైబ్రరీ ఇన్‌ఛార్జి రమణ, పాలనాధికారి సుమన్ తదితరులు ఉన్నారు.

వ్యాపారిని బెదిరించిన ఇద్దరిపై కేసు

రామగిరి సెప్టెంబర్ 12 : రియల్ ఎస్టేట్ వ్యాపారి సైండ్ల తిరుపతిని బెదిరించి రూ. 20 లక్షలు డిమాండ్ చేసిన మంథనికి చెందిన ఇనుముల సతీశ్, రావికంటి సతీశ్‌పై కేసు నమోదు చేసినట్లు రామగిరి పీఎస్ ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కల్వచర్లకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సైండ్ల తిరుపతి వద్దకు గత జూన్ లో మంథనికి చెందిన ఇనుములు సతీష్ తన గన్‌మెన్‌తో కల్వచర్ల గ్రామం వద్ద గల వెంచరు వద్దకు వచ్చి ఏలాంటి అనుమతి లేకుండా ప్లాట్లు విక్రయాలు చేస్తున్నవని బెదిరించి అతని వద్ద రూ. 20 లక్షలు డిమాండ్ చేశాడు. ఇట్టి డబ్బులో రూ. 10 లక్షలు మంథని రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద రావికంటి సతీష్ అనే వ్యక్తి ద్వార ఇనుముల సతీష్‌కు ముట్టజేప్పినట్లు తెలిపారు. మిగిత డబ్బుల కోసం పదే పదే బెదిరించగా వ్యాపారి తిరుపతి రామగిరి పోలీస్‌లను ఆశ్రయించి ఆ ఇద్దరి వ్యక్తులపై ఫిర్యాద్ చేయగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాద్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

జూలపల్లి, సెప్టెంబర్ 12 : ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పీఆర్సీ అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం సంస్థ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇక్కడ సంస్థ రాష్ట్ర బాధ్యుడు కొండవేణ జగన్, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నమనేని దిలీప్, మునికుమార్, మండల బాధ్యుడు నాగరాజు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్12: పంచాయతీ కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కలెక్టరేట్‌లో డీపీవో వీరబుచ్చయ్యకు గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ ఖాజా, ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య, నాయకులు శ్రీనివాస్, రాజయ్య, లక్ష్మణ్, పంచాయతీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

ఎలిగేడు, సెప్టెంబర్ 12 : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాకల్‌దేవ్‌పల్లిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. వైద్యాధికారి నిస్సీ క్రిస్టీనా, సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ ఓదేశ్వరి, ఏఎన్ఎం అమృత, ఆశ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

గర్రెపల్లిలో డీపీవో పర్యటన

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 12: గర్రెపల్లిలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య గురువారం పర్యటించారు. ఓటర్ జాబితా ముసాయిదా తయారీ, ముద్రణ పూర్తి కావాలని, శుక్రవారం జీపీల్లో ప్రదర్శించాలని సూచించారు. ఇక్కడ ఎంపీడీవో దివ్యాదర్శన్ రావు, కార్యదర్శి లచ్చయ్య, సిబ్బంది ఉన్నారు.

డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై ప్రచారం చేయాలి

పెద్దపల్లి, సెప్టెంబర్12: జిల్లాలో మత్తు పదార్థాలు, డ్రగ్స్ తీసుకుంటే కలిగే నష్టాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ నియంత్రణకు చేపట్టిన చర్యలపై కలెక్టరేట్‌లో గువారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశ నిర్వహిం చారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మత్తు పదార్థాల వాడకం నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, వినియోగం వల్ల కలిగే నష్టాలపై చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. గోదావరిఖని దవాఖానలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేశామని, అవసరమైన వారికి అందులో చికిత్స అందించాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, డీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్, అధికారులు, కలెక్టరేట్ ఏవో ప్రకాశ్ పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లాలో గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో హనుమా నాయక్, ఏసీపీలు జీ కృష్ణ, రమేశ్, జిల్లా అధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణల పై కఠిన చర్యలు

జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ ఆక్రమణల పై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. మండలాల వారీగా ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, నాలాల ఆక్రమణలను గుర్తించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వీ హనుమా నాయక్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జీఎం ఆఫీస్ గణపతికి 108 నైవేద్యాలు

గోదావరిఖని, సెప్టెంబర్ 12: సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో కొలువుదీరిన గణపతి విగ్రహానికి గురువారం 108 రకాల నైవేద్యాలు సమర్పించి పూజించారు. ఇక్కడ రామగుండం రీజియన్ .జీఎం సేఫ్టీ కేహెచ్ఎన్ గుప్తా, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఫైనాన్స్ అధికారి ధనలక్ష్మీబాయి, పర్చేస్ అధికారి శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, హన్మంతరావు, దేవాచారి, ఇందురి సత్యనారాయణ, రాజశేఖర్, మురళి, ఉమేశ్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

కోల్‌సిటీ, సెప్టెంబర్ 12: నగరంలోని 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా పలు గణపతి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు కార్పొరేటర్‌ను సన్మానించారు. అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

జూలపల్లి, సెప్టెంబర్ 12 : జూలపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం నాయకులు గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ జూలపల్లి, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్లు కొంజర్ల వెంకటయ్య, పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఎస్ఐ శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

ఓదెల, సెప్టెంబర్ 12: బాయమ్మపల్లి హనుమాన్ దేవాలయంలోని వినాయక మండపంలో కుంకుమ పూజలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రామగిరి, సెప్టెంబర్ 12: మండలంలోని సెంటినరీకాలనీలోని శ్రీరామ్ లక్ష్మణ్ గణేశ్ మండపం, రత్నాపూర్, పన్నూరు, బేగంపేట గ్రామాలలోని గణేష్ మండపాల్లో కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడిని భక్తి శ్రద్ధలతో పూజించారు.

మంత్రుల పర్యటన జయప్రదం చేయాలి

ధర్మారం,సెప్టెంబర్12:ఈనెల 14న మండలంలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పర్యటించునున్నారని, ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ధర్మారం ఎంపీడీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం 9:45 గంటలకు నంది పంప్ హౌస్ ఎదుట ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారని వివరించారు. డిప్యూటి సీఎంతో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,జగిత్యాల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆయన వెంట పర్యటిస్తారని వివరించారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన వివరాలను వెల్లడించారు. ఆయన వెంట ధర్మారం ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,పాలకుర్తి రాజేశం, కోమటి రెడ్డి రవీందర్ రెడ్డి,గంధం మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పర్యటనకు భారీ ఏర్పాట్లు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్12: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్కమార్క పట్టణంలోని జెండా చౌరస్తాలో శనివారం నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే విజయరమణారావు పిలుపునిచ్చారు. జెండా చౌరస్తాలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. అధికారులకు పలు ఊ సంబంధిత శాఖలైన మున్సిపల్, విద్యుత్, ఆర్అండ్‌బి, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వెంట ఆర్డీవో బీగంగయ్య, విద్యుత్ ఎస్ఈ బొంకూరి సుదర్శన్, మున్సిపల్ కమిషన్ ఆకుల వెంకటేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

జూలపల్లి, సెప్టెంబర్ 12 : కాచాపూర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపనకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయరమణారావు హాజరవుతున్నట్లు ధూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ గండు సంజీవ్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద యెత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

రేపు శంకుస్థాపన

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 12: మండలంలోని రాఘవాపూర్ సబ్‌స్టేషన్‌లో పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం, రంగాపూర్‌లో రూ1.70 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు డిప్యూటీ సీఎం మల్ల భట్టివిక్రమార్క శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు గురువారం ఎస్ఈ బొంకూరి సుదర్శన్‌తో పాటు ఎమ్మెల్యే విజయరమణారావు, ఆర్డీవో బొద్దుల గంగయ్య ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మృతి

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 12: రేగడిమద్దికుంటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అన్నెడి మహిపాల్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. మహిపాల్ రెడ్డి నల్గొండ జిలా ఆలేరు మండలం తూర్పుగూడెంలో వ్యవసాయ భూమిని కౌలు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. బుధవారం ఇంటి నుంచి నల్గొండ జిల్లాలోని కౌలుకు తీసుకున్న భూమి వద్దకు వెళ్లాడు. గురువారం అక్కడే వ్యవసాయం పనులు చేస్తుండగా ఛాతిలో నొప్పి రావడంతో దవాఖానకు తరలించగా మార్గమధ్యలోనే మృతి చెం దాడు. భార్య శారద, ఇద్దరు కొడుకులు ఉన్నారు. విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ప్రభుత్వ దవాఖానలో సదరమ్ క్యాంపు

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 12: గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో గురువారం సదరమ్ క్యాంపు నిర్వహించారు. మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. మొత్తం 80మంది స్లాట్ బుక్ చేసుకోగా 40మంది లోకో మోటార్(ఓహెచ్), మానసిక వికలాంగులు క్యాంపునకు హాజరయ్యారు. ప్రథమంగా స్థానికంగా సదరమ్ క్యాంపు ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ప్రజలు అభినందనలు తెలిపారు. ఇక్కడ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్, ఆర్ఎంవో అశోక్, వైద్యులు రాజు, సన్నిత్, మున్సిపల్ కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, బాలరాజ్‌కుమార్, ముస్తాఫా, గట్ల రమేష్, తదితరులు ఉన్నారు.

స్పోర్ట్స్ డ్రెస్‌ల వితరణ

ధర్మారం,సెప్టెంబర్12: కటికెనపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై ఈదుల వివేకానందరెడ్డి అందించిన సాయంతో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్, షూల పంపిణీ, ప్రాథమిక పాఠశాలలో రూ.20 వేల విలువైన వాటర్ ప్యూరిఫైర్‌ను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ్వకేట్ ఈదుల ప్రదీప్ రెడ్డి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, మోతీలాల్ నాయక్, ఉపాధ్యాయులు, విశాఖ ట్రస్ట్ వలంటీర్ పొన్నం సంధ్య, పెసరి స్వప్న, సీఆర్‌పీ భట్టు కుమార స్వామి, వలంటరీ పొన్నం కృష్ణ, పీఈటీ తమ్మనవేణి కుమార్, రామడుగు భాగ్యలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి సుజాత,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

గురుకులాలపై పట్టింపేది?

సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 : కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోవడం లేదని, పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష అన్నారు. పట్టణంలోని శాస్త్రీనగర్‌లో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను గురువారం సందర్శించారు. పాము కాటుకు గురైన విద్యార్థిని పరామర్శించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడారు. ఇదే పాఠశాలలో ఇటీవలే కలుషిత ఆహారం తిని దాదాపు 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వం గురుకులాలపై దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్, బొల్లం భూమేశ్, తోట వెంకటేష్, గుర్రం వంశీ, శ్రావణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ పోటీలు

జూలపల్లి, సెప్టెంబర్ 12 :జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఎంపిక పోటీలు గురువారం ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి జోనల్‌స్థాయి పోటీలకు పంపిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఎంఈవో కవిత, హెచ్ఎం లక్ష్మణ్, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి మహేం దర్, పీఈటీల సంఘం జిల్లా కార్యదర్శి దాసరి రమేశ్, పీడీలు సురేశ్, శ్రీనివాస్, పీఈటీలు ఆమని, నాగరాజు, సరస్వతి పాల్గొన్నారు.

ఫైల్ నెం :101పిడిఎల్12, గురువారం, 12-09-2024

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత

సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 : రాష్ట్ర స్థాయి 34 సబ్-జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యార్థి నాంపెల్లి సిద్దార్థ ఎంపికైనట్లు అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో క్రీడాకారుడు సిద్దార్థను నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్12 : పెగడపల్లి హైస్కూల్ పదో తరగతి విద్యార్థి సీహెచ్ వరుణ్ కుమార్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కే కోటేశ్వర్‌రావు గురువారం తెలిపారు. ఈనెల1న జరిగిన జిల్లా స్థాయి జూనియర్ ఇంటర్ బేస్‌బాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా జట్టుకు అర్హత సాధించాడు. కార్యక్రమంలో పీడీ బి కుమారస్వామి, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

తోటి స్నేహితుల ఉదారత

పాలకుర్తి, సెప్టెంబర్12: బసంత్‌నగర్‌లోని సుభాష్‌నగర్‌కు చెందిన కన్నం మహేశ్ (32) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మహేశ్ కుటుంబానికి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచారు. బసంత్‌నగర్ ఉన్నతపాఠశాలలో 2007-08 బ్యాచ్ ఎస్ఎస్‌వి విద్యార్థులందరూ కలిసి మహేష్ కూతురు త్రిపుర పేరున పోస్టాఫీస్‌లో రూ. 60 వేలు విలువైన ఫిక్స్‌డిపాజిట్ చేశారు. వారికి మహేష్ భార్య శిరీష కృతజ్ఞతలు తెలిపారు.

కనీస పెన్షన్ రూ.18వేలు చెల్లించాలి

గోదావరిఖని, సెప్టెంబర్ 12: సింగరేణిలో రిటైర్డు కార్మికులకు నెలకు కనీస రూ. 18వేల పెన్షన్ చెల్లించాలని ఎన్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్ గంగపుత్ర తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మినిమమ్ వేజెస్ అడ్వజరీ బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్ పేర్కొన్న హామీల వీడియోను ప్రదర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఇక్కడ ఎన్‌సీపీ జిల్లా నాయకు లు చెన్నూరి నాగరాజు, విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్, యువజన నాయకులు మెగులూరి మహేశ, కుమ్మరి నాగార్జున, అక్కపెల్లి చంద్రశేఖర్, ఆజాద్, మణిదీప్, గోలివాడ సరిత, గుంటి విజయలక్ష్మీ, బద్రి లక్ష్మీ, మామిడిపల్లి రాజేశ్వరి, ఇరుకుల్ల లక్ష్మీ, కాంపెల్లి శంకరమ్మ, దానవేన రమ ఉన్నారు.

వందశాతం సర్వే పూర్తి చేయాలి

జ్యోతినగర్, సెప్టెంబర్ 12: ఓటరు జాబితా సవరణ కోసం రామగుండం నియోజకవర్గంలో ఇంటింటా చేపట్టిన సర్వే ప్రక్రియ వందశాతం పూర్తి కావాలని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, ఈఆర్వో జే అరుణ శ్రీ సూచించారు. ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో బూత్‌లెవెల్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ సూపర్‌వైజర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 14లోగా డీఎస్ఈలను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. సదరం జాబితాలో ఉన్న పీడబ్ల్యూడీ ఓటర్లను గుర్తించి ఆన్‌లైన్‌లో మార్క్ చేయాలన్నారు. రామగుండం, అంతర్గాం, పాలకుర్తి తహసీల్దార్లు కుమార స్వామి, రమేశ్, జ్యోతి, అధికారులు తిరుపతి, చంద్రశేఖర్, ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 12 : సింగరేణి సంస్థలోని సులబ్ కాంప్లెక్స్‌ల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. అశోక్ ఆర్జీ-2 ఏరియా పీఎం అనిల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్మికులకు అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ లలిత, వెంకటమ్మ, బుచ్చమ్మ, రమేశ్, మల్లేశ్, సరోజన, రాజేశ్వరీ, శారద పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 12: కార్మిక కుటుంబాల యాజమాన్యం అందిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని సేవా అధ్యక్షురాలు మాలతీసూర్యనారాయణ అన్నారు. గురువారం సింగరేణి సెక్టార్-3 పాఠశాలలో సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె శిక్షణలో ఏమైనా సమస్యలున్నాయని తెలుసుకుని మాట్లాడారు. కోఆర్డినేటర్ వేణుగోపాల్, దేవారెడ్డి, హెచ్ఎం సుందర్‌రావు, ఫ్యాకల్టీ రమ ఉన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా''
తేది: **23 సెప్టెంబర్ 2024**న మ. **12.30**గం. నుండి మ. **3.30**గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxxx8886	శ్రీగద్దె గణేష్	40498	07 జూన్ 24	9.62	9.42
2	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxxx8361	కుర్మ ఈశ్వర్	111452.23	07 జూన్ 24	22.64	22.18
3	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxxx9987	కొడూరి సుధీర్ కుమార్	93337	26 ఆగస్టు 24	19.7	19.3
4	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxxxx3109	గుగులోతు సురేష్ నాయక్	95359	04 ఆగస్టు 24	20	19.8
5	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx3278	ముత్యాల రామేష్	244519	04 ఆగస్టు 24	50.1	47.62
6	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx0786	నక్క నాగరాజు	70065	15 మార్చి 24	13.51	11.76
7	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx2016	తాటిపల్లి బాబు	87033	07 జూన్ 24	19.88	19.28
8	రామగుండం	xxxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస్	52699	07 జూన్ 24	9.08	8.98
9	పెద్దపల్లి	xxxxxxxxxxxxx6062	సుంకరి రూపా వాణి	118946	07 జూన్ 24	23.6	23.12

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్